ప్రజాశక్తి
గురువారం 27 మార్చి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ప్రమాణాలకు నామాలు

ఎంజి రోడ్డులో జరుగుతున్న సిల్టు పనులు

- నాసిరకంగా సిల్టు తొలగింపు పనులు
- అవుట్‌ఫాల్ డ్రైన్స్ పనుల తీరుపై విమర్శలు
- కాంట్రాక్టర్లు, అధికారుల చేతివాటం..!

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరంలో జరుగుతున్న పలు రకాల పనులకు సంబంధించి ప్రమాణాలకు తిలోదకాలిస్తూ సదరు కాంట్రాక్టర్లు పని చేయిస్తున్న తీరు పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అవుట్‌ఫాల్ డ్రైయిన్స్ లాంటి పెద్ద డ్రైన్లలో సిల్టు తొలగించే వర్క్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతుంటాయి. కాంట్రాక్ట్ చేజిక్కించుకున్న పలువురు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అటు రాజకీయ నాయకులు, ఇటు అధికారులను తమ గుప్పిట్లో పెట్టుకొని ఆడిందే అట...పాడిందే పాట అన్నట్లు కాంట్రాక్టర్ల పని తీరు తయారైంది. సిల్టు వర్క్ కాంట్రాక్ట్ తీసుకున్న వారు అందుబాటులో ఉంటూ అనుభవం కల్గిన కార్మికులను పెట్టి, ఎక్కడికక్కడ డ్రైన్ అడుగు వరకు పూర్తి స్థాయిలో సిల్టు తొలగించాలి. ఎంతో కష్టతరమైన ఇటువంటి వర్క్‌కు డ్రైన్ల మధ్యలో ఏదేని అడ్డంకులు ఎదురయినా సదరు ఇంజినీరింగ్ అధికారుల ద్వారా క్లియర్ చేయిస్తూ ప్రమాణాలకనుగుణంగా నిర్దేశించిన కాలానికి పనులు పూర్తి చేయించాల్సి ఉంటుంది. అవుట్‌ఫాల్ డ్రైన్ ద్వారా వర్షపునీరు నగర శివారు వరకు ఎక్కడా నిలిచిపోకుండా ఉండాలి. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ప్రారంభమైన సిల్టు తొలగింపు పనులు అత్యంత నాసిరకంగా జరుగుతున్నాయి. వీటిని ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షణ కొరవడిందనే చర్చ లేకపోలేదు.

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటి ముంపుకు నగరం గురికాకుండా ఉండటానికి ప్రతి వేసవి కాలంలో అవుట్‌ఫాల్ డ్రైన్స్‌లో పేరుకుపోయిన సిల్టును తొలగించే పనిని కాంట్రాక్టర్ల ద్వారా చేయిస్తుంటారు. నగర వ్యాప్తంగా ప్రతి ఏటా ఈ పనిని ముందస్తుగా చేయించకుండా వర్షాలు ప్రారంభమయ్యే సమయంలో తీరిగ్గా అదే సమయంలో సిల్టు పనులు చేయించి కోట్లాది రూపాయలు ఖర్చు చేసినా ప్రయోజనం లేకుండా పోతుండేది. వీటన్నింటికీ మూలకారణం కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు సిండికేట్‌గా ఏర్పడి తూతూ మంత్రంగా పనులు చేయిస్తూ భారీ మొత్తంలో సొమ్ము చేసుకోవడం సర్వసాధారణంగా నడిచే ప్రక్రియ అని ఆ విభాగంలోని అధికారుల నుంచే సమాచారం వినిపిస్తుంటుంది. ఈ ఏడాది కొంత (మిగతా 2లో)

రొయ్యల చెరువులకు సౌర విద్యుత్తు

- కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

మాట్లాడుతున్న కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఆక్వా రైతులకు సౌర విద్యుత్తు అందించడానికున్న సాధ్యాసాధ్యాలు పరిశీలించడానికి కృష్ణా జిల్లాలో కొన్ని రొయ్యల చెరువులకు సౌర విద్యుత్తు ఏర్పాటు చేసి ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నామని కలెక్టర్ డీకే బాలాజీ చెప్పారు. చెరువుకు రెండువైపులా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసి సౌర విద్యుత్తు అందిస్తున్నామన్నారు. ఒక్కో చెరువుకు రెండు వైపులా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం ద్వారా 14,400 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయొచ్చని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రయోగ ఫలితాల ఆధారంగా విశ్లేషణ చేసి జిల్లా అంతటా దీన్ని అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తమ జిల్లాలో ప్రగతి గురించి ప్రజంటేషన్ ఇచ్చారు. కృష్ణా జిల్లాలో వృద్ధి రేటులో పారిశ్రామిక రంగం వాటా కేవలం 12 శతం మాత్రమే ఉందన్నారు. పరిశ్రమల స్థాపనకు జిల్లా అనుకూలంగా ఉన్నప్పటికీ ఇక్కడ భూముల ధరలు ఒక సమస్యగా ఉందన్నారు. అలాగే పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి నిబంధనల్లోనూ కొన్ని సడలింపులు అవసరమన్నారు. ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం ఒక పరిశ్రమ స్థాపించాలంటే తొమ్మిది మీటర్ల విస్తీర్ణమున్న రహదారి ఉండాలని, అయితే పంజాబ్, తమిళనాడు లాంటి రాష్ట్రాలు ఆరు మీటర్లకే అనుమతులిస్తున్నాయని వాటిని ఆదర్శంగా తీసుకుని ఇక్కడ కూడా ఈ నిబంధనలు సడలించే అంశాన్ని పరిశీలించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వరి ఎక్కువగా సాగు చేస్తున్నారని, ధాన్యం కొనుగోలు సమయంలో తేమ సమస్య వస్తున్న కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం డ్రైయర్లను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు.

రెక్కల కష్టం... మిగిలింది నష్టం

- అగ్ని ప్రమాదంతో మిర్చి రైతుల్లో ఆందోళన
- సిఐను నిలదీసిన రైతులు
- కోల్డ్ స్టోరేజీ యాజమాన్యంపై కేసు నమోదు

సిఐను నిలదీసిన రైతులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట పట్టణం తొర్రగుంటపాలెం సమీపంలోని తిరుమలగిరి రోడ్డులోని సాయి తిరుమల అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో రైతులు కోట్లాది రూపాయల పంటను నష్టపోయారు. మొత్తం తొమ్మిది అగ్నిమాపక వాహనాల ద్వారా కోల్డ్ స్టోరేజీలో మంటలను సిబ్బంది అదుపులోకి తీసుకొచ్చారు. స్టోరేజీలోని బ్లాక్ ఎ మొత్తం ఐదంతస్తులు మంగళవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో ఒక్కసారిగా కుప్పకూలింది. బుధవారం అగ్నిమాపక సిబ్బంది పడిపోయిన శిథిలాలను జెసిబి ద్వారా తొలగిస్తూ మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కోల్డ్ స్టోరేజ్‌లో సుమారు 400 మంది రైతులు 35 వేల టిక్కీల మిర్చిని నిల్వ ఉంచారు. మార్కెట్ విలువ ప్రకారం సుమారు 12.5 కోట్ల వరకు మిర్చి రైతులకు నష్టం వాటిల్లింది.

కోల్డ్ స్టోరేజ్ వద్దకు బుధవారం వచ్చిన జగ్గయ్యపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లును తమకు న్యాయం చేయాలంటూ మిర్చి రైతులు నిలదీశారు. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం ప్రమాదం జరగడానికి ముందు అర్ధరాత్రి సమయంలో లారీలతో మిర్చిని తరలించిందని రైతులు ఆరోపించారు. కోల్డ్ స్టోరేజీ సిసి కెమెరాలను పరిశీలించాలని, ఫైర్ సేఫ్టీ లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఇన్సూరెన్స్ రెన్యువల్ పూర్తయిన విషయం తెలిసి కూడా ఎందుకు రెన్యువల్ చేయలేదని, ఇంత జరిగినా కోల్డ్ స్టోరేజీ యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయలేదని నిలదీశారు. యాజమాన్యం జగ్గయ్యపేట (మిగతా 2లో)

27-3-2025 గురువారం
ఇఫ్తార్ (సాయంత్రం) : 6.25
28-03-2025 శుక్రవారం
సహర్ (ఉదయం) : 4.49

చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలి

- 29న మహాధర్నాను జయప్రదం చేయండి
- సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు కాశీనాథ్

బీసెంట్ రోడ్డులో ప్రచారం నిర్వహిస్తున్న చిరు వ్యాపారులు

ప్రజాశక్తి-విజయవాడ

చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నేతల దౌర్జన్యాలు ఆపాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ఈ నెల 29న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే మహాధర్నాలో చిరు వ్యాపారస్తులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు దోనేపూడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం బీసెంట్ రోడ్ మహంతి మార్కెట్ నుండి లెనిన్ సెంటర్ వరకు కరపత్రాలు పంచుతూ ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు చిరు వ్యాపారస్తుల పట్ల కక్ష సాధింపు చర్యలకు దిగడం సరైంది కాదన్నారు. 50 సంవత్సరాలకు పైగా నగరంలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న హాకర్లను తొలగించాలని చూస్తున్నారన్నారు. బీసెంట్ రోడ్డులో స్థానిక ప్రజాప్రతినిధుల అనుయాయులను తీసుకొచ్చి దౌర్జన్యంగా వ్యాపారాలు చేయించడం ఎంతవరకు సబబో ఆలోచించాలన్నారు. గతంలో కండ్రిక, రాజీవ్ నగర్, భాను నగర్, సత్యనారాయణపురం, లెనిన్ సెంటర్ ప్రాంతాల్లో చిరు వ్యాపారులను (మిగతా 2లో)

క్షతగాత్రుడికి పరామర్శ

అవనిగడ్డ: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పులిగడ్డపల్లెపాలెం గ్రామానికి చెందిన నాగిడి శ్రీనివాసరావును వైసిపి నేతలు బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువనేత బడే గౌతమ్, వర్రే బసవరావ్, గల్లా జితేంద్ర, తేజ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

చిరు వ్యాపారులకు రక్షణ కల్పించాలి

తొలగించారని, ఇప్పుడు బీసెంట్ రోడ్డులో పోటీ వ్యాపారాలు పెట్టించి పాత వారి జీవనోపాధిని దెబ్బతీయాలని చూస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లో పాత వారిని తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో వ్యాపారాలు చేసుకుంటున్న వారిని తొలగించడం న్యాయమా అని ప్రశ్నించారు. పోలీస్ కమిషనర్, మున్సిపల్ కమిషనర్లు స్పందించి చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, కోశాధికారి వై.సుబ్బారావు, బాలబొమ్మ లక్షణ, హాకర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి సిహెచ్.మురళి, ఎస్‌కె మస్తాన్, కుమార్, వై.స్రవంతి, బి.లక్ష్మి పాల్గొన్నారు.

రెక్కల కష్టం... మిగిలింది నష్టం

యూనియన్ బ్యాంక్ నుండి వివిధ దఫాలుగా సుమారు రూ.6.60 కోట్ల వరకు 19 మంది పేర్ల మీద కొద్ది రోజుల క్రితమే రుణం తీసుకుందని తెలిపారు. నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయలేని కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో తహశీల్దార్ మనోహర్ ఫిర్యాదు మేరకు కోల్డ్ స్టోరేజీ యజమాని రావూరి శ్రీనివాసరావు తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రమాణాలకు నామాలు

ముందస్తుగానే సిల్టు తొలగింపు పనులను ఇంజినీరింగ్ అధికారులు ప్రారంభించారు. పనులు మాత్రం అనుకున్నంత నాణ్యతా ప్రమాణాల ప్రకారం జరగడం లేదనే చర్చ ప్రజారోగ్య విభాగం పర్యవేక్షణాధికారుల నుంచి వినిపిస్తుండటం గమనార్హం.

సర్కిల్–2 పరిధిలోని ఎంజి రోడ్డు, కారల్ మార్క్స్ రోడ్డు, గోపాల్‌రెడ్డి రోడ్డు, మ్యూజియం రోడ్డు పరిధిలోనే కాకుండా సర్కిల్–1, 3 పరిధిలో కూడా సిల్టు తొలగింపు పనులు జరుగుతున్నాయి. సర్కిల్–2 పరిధిలో ఎనిమిది కిలోమీటర్ల పొడవున పోలీసు కంట్రోల్ రూమ్ నుంచి బిఎస్‌ఎన్ఎల్ ఆఫీసు వరకు, అలాగే మూడు కిలోమీటర్ల పొడవున బందర్ రోడ్డులో, మరో రెండు కిలోమీటర్ల పొడవున గోపాల్ రెడ్డి రోడ్డు, అదే స్థాయిలో మ్యూజియం రోడ్డులో కూడా సిల్టు తొలగింపు పనులు జరగాలి. ఇదే రీతిలో ఏలూరు రోడ్డులో బిఎస్‌ఎన్ఎల్ ఆఫీసు వద్ద నుంచి రామవరప్పాడు వరకు సుమారు పది కిలోమీటర్లు, అలాగే బందర్ రోడ్డులో బెంజిసర్కిల్ వరకు మరో పది కిలోమీటర్లు పొడవునా షిల్టు తొలగించాల్సి ఉంది. కారల్‌మార్క్స్ రోడ్డు, ఎంజి రోడ్డు సర్కిల్–2 పరిధి వరకు ఈ పనుల అంచనా విలువ రూ.19 లక్షలు. అలాగే గోపాల్‌రెడ్డి రోడ్డు, మ్యూజియం రోడ్డు సిల్టు తొలగింపుకు రూ.14 లక్షలు ఖర్చు చేస్తున్నారు. కారల్‌మార్క్స్ రోడ్డు రామవరప్పాడు వరకు, బెంజిసర్కిల్ వరకు ఎంజి రోడ్డులో షిల్టు తొలగింపుకు సుమారు రూ.50 లక్షల వరకు కేటాయించినట్లు తెలిసింది. ప్రస్తుతం పోలీసు కంట్రోల్ రూమ్ సమీపంలో నుంచి ఎంజి రోడ్డు, కారల్ మార్క్స్ రోడ్డులో షిల్టు తొలగింపు పనులు గడిచిన మూడు రోజుల నుంచి జరుగుతున్నాయి. అయితే ఎంతో కష్టమైన ఈ పనిని చాలా జాగ్రత్తగా, నిబంధనల ప్రకారం చేయాల్సి ఉందని సంబంధిత అధికారులు గుర్తు చేస్తున్నారు. 10–20 మీటర్ల పొడవు పరిధిలో డ్రెయిన్‌లో ఇసుక బస్తాలు అమర్చి, డ్రెయిన్ అడుగు వరకు పూర్తి స్థాయిలో షిల్టు తొలగించాలి. ఈ పనిలో నైపుణ్యం కల్గిన కార్మికులతో పాటు అవసరమైన చోట యంత్రాలను సైతం పెట్టి చాలా జాగ్రత్తగా చేయించాలి. కానీ పనులు జరుగుతున్న ఈ రెండు రోడ్ల పరిధిలో అనుభవం కల్గిన, నైపుణ్యం ఉన్న వర్కర్స్ కానీ, ప్రమాణాలు పాటిస్తున్నట్లు లేదని స్వయంగా ఈ పనుల్లో అనుభవం కల్గిన విఎంసి అధికారులే స్పష్టం చేస్తున్నారు. పైపైన పేరుకుపోయిన చెత్త చెదారం, మురుగు తొలగిస్తూ అడుగున పేరుకుపోయిన సిల్టు తొలగింపు పనులు పూర్తి స్థాయిలో జరగడం లేదనే చర్చ అధికారుల్లో లేకపోలేదు. ఇప్పటికయినా ఎంతో ప్రాధాన్యత కల్గిన, ముఖ్యమైన సిల్టు తొలగింపు పనులు ప్రారంభం నుంచి తనిఖీలు చేస్తూ, పూర్తిస్థాయిలో జరిగేటట్లుగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు. అయితే ఏలూరు రోడ్డు, బందర్ రోడ్డులో జరుగుతున్న పనుల తీరుపై సదరు కాంట్రాక్టర్‌ను ప్రజాశక్తి ఫోన్‌లో వివరణ కోరగా... పనుల అంచనా విలువ ఎంతో తనకు ఇంకా తెలియదని, సంబంధిత ఎఇ వద్ద వివరాలుంటాయని, లెస్‌కు వేసి పనులు చేయిస్తున్నామనడం గమనార్హం. అలాగే ఈపనులు పర్యవేక్షిస్తున్న సర్కిల్–2 ఎ.ఇని ప్రజాశక్తి వివరణ కోరగా... పనుల్లో ఎటువంటి లోపం జరగడానికి వీలు లేదని, తాను దగ్గరుండి పని చేయిస్తున్నానని, కాంట్రాక్టర్‌ను కూడా ఇక్కడకు రావద్దన్నానని ఎఇ చెప్పారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, గోపువానిపాలెం
పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం.నిల్/2025 — **తేది : 24-03-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, గోపువానిపాలెం గ్రామపంచాయతీ ఈ దిగువ షెడ్యూలులో చూపిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై చేసుకొనుటకు ది. 29-3-2025వ తేదీ శనివారం ఉదయం 11-00 గం.లకు గోపువానిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే విధంగా ఆ రోజు సాయంత్రం 3-00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. వివరములకు కార్యాలయం పనిచేయు వేళల యందు కార్యాలయంలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పోస్టు వివరము	వ్యక్తులు	టెండరు కాలము	ధరావత్తు
1.	స్వీపరు	1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-
2.	ట్యాంక్ ఆపరేటర్	1		రూ.1000/-
3.	ఎలక్ట్రీషియన్	1		రూ.1000/-

నోట్ : 1) అనుభవము కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) నిధులు లభ్యతను బట్టి జీతం చెల్లించబడును.

సం॥ పి.శివనాగరాజు
పంచాయతీ కార్యదర్శి,
గోపువానిపాలెం గ్రామపంచాయతీ.

సం/- యార్లగడ్డ భూషయ్య
సర్పంచ్
గోపువానిపాలెం గ్రామపంచాయతీ.

పేరు మార్పు / సవరణ

నేను మద్దినేని కోటేశ్వరరావు, S/o. మద్దినేని వెంకటేశ్వరరావు, నివాసం : డోర్ నెం. 4-125, జయంతికాలనీ, నందమూరు, కృష్ణాజిల్లా. ప్రస్తుతం ఆధార్‌కార్డులో నా కుమారుడి పేరు మద్దినేని అజయ్‌కుమార్ S/o మద్దినేని కోటేశ్వరరావుగా నమోదు కాబడినది. నేను కవులురు నారాయణరావు మరియు జయలక్ష్మి గార్లకి చట్టబద్ధంగా దత్తత ఇచ్చినాను. వీరిరువురూ ప్రస్తుతం మరణించిన పిదప, తిరిగి జన్మత: జన్మనిచ్చిన తల్లితండ్రులైనటువంటి మద్దినేని కోటేశ్వరరావు, నాగమణి తిరిగి మా దగ్గర వుంచుకుని పెంచుకుందామని నిర్ణయించుకోవటం జరిగినది. దత్తత తీసుకున్న తల్లిగారు కేంద్ర ప్రభుత్వ డిఫెన్స్‌లో చేస్తూ, అజయ్‌కుమార్‌ను నామినిగా పెట్టి మరణించినారు. తల్లికి సంబంధించి బెనిఫిట్స్ రావాలంటే గౌరవ డిఫెన్స్ వారు మద్దినేని అజయ్‌కుమార్ నుండి కవులూరు అజయ్‌కుమార్ S/o. (లేటు) కవులూరు నారాయణరావు **(KAVULURU AJAY KUMAR, S/O (LATE) KAVULURU NARAYANA RAO)** మరియు **(LATE) (KAVULURU JAYALAKSHMI)** అని పేరు మార్పు చేయటం జరిగినది.

ప్రకటన

మహారాజశ్రీ జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ నందు ప్రస్తుతం ఏలూరు జిల్లా

IA.148 /2022, OS.30 /2022

పిటీషర్ / వాది : పంతగాని కమల
రెస్పాండెంట్స్ / ప్రతివాదులు 1 to 3 :
గోవాడ సుదీర్ (Died) మరియు 2 గురు
To
R-1/D–1: గోవాడ పుష్పవతి, W/o.సుదీర్, పాతపేట, 48 సంవత్సరాలు, అంబేద్కర్ నగర్, గూడూరు టౌన్, కృష్ణా జిల్లా
R-2 /D–2 : గోవాడ తరుణ్, S/o.సుదీర్, పాతపేట, 20 సంవత్సరాలు, అంబేద్కర్ నగర్, గూడూరు టౌన్, కృష్ణా జిల్లా

ఈ నెంబర్ దావానందు సమన్లు మరియూ పిటిషన్ IA.148/2022 నందు నోటీసులు కోర్ట్ వారు ఎన్ని సార్లు పంపిన మీరు తీసుకోని కారణంగా ఈ ప్రకటన జారీ చేయడమైనది. కావున పై కోర్ట్ వారి యెదుట ది:**09-04-2025** వ తేదీన ఉదయం 10:30 నిమిషముల లగాయతు న్యాయవాది గారితో గాని, స్వయంగా గాని హాజరై మీ వాదన తెలియజేయ గలరు, లేని యెడల ఈ దావా మరయు పిటిషను పరిహారం మీ పరోక్షమున తీర్మానించగలరు.

వాయిదా Date : **09-04-2025**

ఇనుముల శ్రీనివాస్
న్యాయవాది, జంగారెడ్డిగూడెం పట్టణం.
ఏలూరు జిల్లా. సెల్: 9912256871,

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.144/2023

పరుచూరి సీతారాములు ... వాది
Vs
జవ్వాంగుల వెంకట రఘునాథ్ బాబు... ప్రతివాది

To
జవ్వాంగుల వెంకట రఘునాథ్ బాబు
తండ్రి కృష్ణమూర్తి, రైల్వే ఉద్యోగి
R/o A -1,AB రెసిడెన్సి, పడమట లంక
విజయవాడ టౌన్, ఎన్టీఆర్ కృష్ణాజిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీస్ అమలు జరగని కారణంచే శ్రీయుత పైకోర్టు వారు ఈన్యూస్ పేపర్ ద్వారా మీకు నోటీసు ఇచ్చుటకు ఆర్డరు వేసియున్నారు. కావున పైదావాలో మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ : 08-04-2025న ఉదయం 10.30గం.లకు పై శ్రీయుత కోర్టు వారి ఎదుట మీరు కానీ, మీ తరపు లాయర్ గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పైదావా మీపరోక్షమున విచారించి తీర్మానించబడును.

// శ్రీయుత పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది: 08-04-2025

ఇట్లు
మునగా వెంకట సాయికుమార్
బి.ఏ,బి.ఎల్.
వాది తరపు అడ్వకేట్
సెల్ నెం:7013130889

గ్రామ పంచాయతీ కార్యాలయం- కుదరవల్లి
నందివాడ మండలం
టెండరు ప్రకటన

ఓ.సి.నెం: **12/2025/పిఎస్** — **తేది: 22-03-2025**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, కుదరవల్లి గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2025 తేదీ నుండి ది. 31-03-2026వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 29-03-2025వ తేదీ ఉదయం 11 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళల యందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును,

వ.నెం.	పనివివరం	సంఖ్య	పనికాలము	ధరావత్తు
1.	పిడబ్ల్యుస్ స్కీమ్ నిర్వహణ మంచినీటి సరఫరా	2	ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు	రూ.1000/-లేదా తత్సమానపత్రం
2.	ఎలక్ట్రీషియన్	1	-డిటో-	-డిటో-

1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/ శ్రీమతి వసంతల సత్యవతి
సర్పంచ్
గ్రామ పంచాయతీ, కుదరవల్లి

సం/ శ్రీ యం.సుధీర్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, కుదరవల్లి

గ్రామ పంచాయతీ కార్యాలయం- రామాపురం
నందివాడ మండలం
టెండరు ప్రకటన

ఓ.సి.నెం: **07/2025/పిఎస్** — **తేది: 22-03-2025**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, రామాపురం గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2025 తేదీ నుండి ది. 31-03-2026వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 28-03-2025వ తేదీ ఉదయం 11 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళల యందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును,

వ.నెం.	పనివివరం	సంఖ్య	పనికాలము	ధరావత్తు
1.	పిడబ్ల్యుస్ స్కీమ్ నిర్వహణ మంచినీటి సరఫరా	1	ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు	రూ.500/-లేదా తత్సమానపత్రం
2.	ఎలక్ట్రీషియన్	1	-డిటో-	-డిటో-

1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2) గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/ శ్రీ మేడేపల్లి ప్రసాద్
సర్పంచ్
గ్రామ పంచాయతీ, రామాపురం

సం/ శ్రీ యం.సుధీర్
పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, రామాపురం

గ్రామ పంచాయితీ కార్యాలయం- ఈలచెట్లదిబ్బ
నాగాయలంక మండలం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2025 — **తేది: 27-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, ఈలచెట్లదిబ్బ గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 30-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వహణ	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ వల్లభనేని నాగబాబు
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, ఈలచెట్లదిబ్బ.

గ్రామ పంచాయితీ కార్యాలయం- వక్కపట్లవారిపాలెం
నాగాయలంక మండలం
టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2025 — **తేది: 27-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, వక్కపట్లవారిపాలెం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 30-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వహణ	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ కొండవీటి సుష్మ
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, వక్కపట్లవారిపాలెం

మాట్లాడుతున్న న్యాయమూర్తి గాయత్రి

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతి విద్యార్థి చట్టాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి.గాయత్రి అన్నారు. బుధవారం స్థానిక రాజేంద్ర నగర్‌లో గుత్తా రామకృష్ణయ్య(టౌన్‌హైస్కూల్) రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సును న్యాయమూర్తి గాయత్రి కల్పించారు. చట్టాలపై పూర్తిగా అవగాహన ఉంటే మంచిందన్నారు. విద్యార్థినిలు ఆకతాయిల వేధింపులు, లైంగిక వేధింపుల పై అవగాహన కల్పించారు. ఎవరి మాయమాటలు నమ్మి ఫోన్ నెంబర్లు ఇవ్వకూడ దన్నారు. బహుమతులకు లొంగి తల్లిదండ్రులకు తెలియకుండా ఎక్కడికి వెళ్ళరాదన్నారు. ఈ కార్యక్రమంలో 1టౌన్ పోలీసులు, శక్తి టిమ్ సభ్యులు శిరిష, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఏ తాలూకా మనుషులం...

- అక్రమంగా పోలవరం మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం రేమల్లి గ్రామంలో పోల వరం కాలువ కట్ట మట్టి అక్రమంగా తవ్వేస్తున్నారు. బుధవారం స్థానికులు తాహసిల్దారుకి సమాచారం అందించగా వెంటనే స్పందించిన ఆయన రేమల్లి విఆర్వోని ఘటన స్థలానికి పంపించి వాహనాలను సీజ్ చేయమని ఆదేశించారు. ఘటన స్థలానికి చేరుకున్న విఆర్ఓ సంఘటన స్థలంలో ఉన్న జెసిపి తో మట్టి తవ్వకం నిలుపుదల చేసి తాహసిల్దారుకి సమాచారం అందించారు. వాహనాన్ని సీజ్ చేసి ఎమ్మార్వో కార్యాలయంకి తరలించమని చెప్పారు. అయితే అక్రమ మట్టి తరలింపుదారులు తాము గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తాలూకా మనుషులమనీ, ఆయనతో మాట్లాడుకుంటాం మీరు వెళ్లి పోండి అని విఆర్ఓకి చెప్పడంతో వెనుతిగారు. అక్కడే ఉండి అన్ని చూస్తున్న స్థానికులు పార్టీలు మారినా మనుషులు మారలేదు అన్నారు. వైసీపీలో అక్రమ మట్టి తోలకాలు చేసిన వారే ఇప్పుడు టిడిపిలో ఆ వ్యక్తులే మట్టి తోలకాలు జరుపు తున్నారంటూ విమర్శలు కురుపి స్తున్నారు. పోలవరం మట్టి మాయమైపోతున్నా రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర వహించాల్సి వస్తుందని రైతులు అంటున్నారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : కృష్ణాజిల్లా బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని సయ్యద్ తాజ్ ఉద్దీన్ బాబా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సహకారాలతో తాహసిల్దార్ కార్యాలయం సమీపంలోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సుమారు 50 మందికి పైగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అక్బర్, షరీఫ్ సూఫీ ,ట్రస్ట్ సభ్యులు ,రహీం ఇబ్రహీం, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులు అరెస్ట్ : డిఎస్‌పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 21వ తేదీన బందర్‌లో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించామని బందర్ డిఎస్పి సిహెచ్. రాజు తెలిపారు. బుధవారం ఇనుగు దురు పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హత్యకు గల కారణాలను వెల్లడించారు. మచిలీపట్నం కాలేఖాన్ పేటకు చెందిన విర్ణాల శ్రీనివాసరావు ను వర్రేగూడెం వాటర్ ట్యాంక్ దగ్గరలో సుంకర ఉదయ వెంకట రమణ, మెరుగు రోహిత్, కొంత మంది కలసి శ్రీనివాసరావుతో గొడవ పడి కొట్టగా చనిపోయాడన్నారు. ఈ కేసులో నిందితులైన 9 మందిని అరెస్టు చేశామని, పరారీలో ఉన్న కడవకొల్లు దయాకర్‌ను త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఇమగుదురు సిఐ,ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్ల దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు : పొలాల్లో ఏర్పాటు చేసే బోర్ల కరెంటు తీగలను కట్ చేసి, వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా సభ్యులను పోలీ సులు బుధవారం అరెస్ట్ చేశారు. గన్నవరం డిఎస్పీ సిహెచ్ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం తాపీ పనిచేసే కుదప గ్రామంకు చెందిన పంది శ్రీను,ఇబ్రహీంపట్నంకు చెందిన ముత్యాల గోపాలకష్ణ, కొత్తూరు రోడ్డుకు చెందిన వెన్నముద్దల దుర్గాప్రసాద్ రెడ్డి లు ముఠాగా ఏర్పడి పొలాల్లో బోర్లు వద్ద కాపర్ వైర్ కోసం దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ దొంగల ముఠాను కంకిపాడు ఎస్ఐ డి సందీప్ చాకచక్యంగా, టెక్నికల్ ఆధారాలతో అదుపులోకి తీసుకున్నారన్నారు. 300 కేజీల బరువున్న 2400 మీటర్ల రాగి వైరుతో పాటు 2 బైకులు, 3 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని, వీటి విలువ 4.5లక్షలు పైగా ఉంటుందని ప్రకటించారు. కంకిపాడు, తోట్లవల్లూరు, ఉంగుటూరు ఆత్కూరు, వీరవల్లి హనుమాన్ జంక్షన్, ఎ.కొండూరు మండలాల్లో 250 పైగా వరుసగా దొంగతనాలు ఈ ముఠా చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. సీఐ మురళీకష్ణ, ఎస్సై సందీప్ బృందంను, ఉయ్యూరు రూరల్ ఎస్సై సురేష్‌బాబులను డీఎస్పీ అభినందించారు.

వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని వెన్నూతల గ్రామంలో విద్యుత్ లైన్లు తగ్గడంతో వరిగడ్డి ట్రాక్టర్ పూర్తిగా దగ్ధమయ్యింది. సుమారు 5 లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే వేరే ప్రాంతం నుంచి వరిగడ్డిని ఉంగుటూరు మండలం లోని వెన్నూతలకు తీసుకువస్తుండగా గ్రామానికి చెందిన దిమ్మిటి ప్రసాద్ ఇంటి దగ్గర రోడ్డు విద్యుత్ లైన్లు కిందకు ఉండటంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈప్రమాదంలో వరిగడ్డి దగ్ధమైంది. గన్నవరం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

CHANGE OF NAME

I, TARUN KUMAR BABULAL S/o. BABULAL (old name) D.No.33-9-15, 3rd Floor, Venigulla Vari Street, Seetharampuram, Vijayawada,NTR District, Andhra Pradesh-520002 My Name has been changed to **TARUN KUMAR S/o. BABULAL (New name)**.Hereafter my name is known as **TARUN KUMAR S/o. BABULAL.**

CHANGE OF NAME

I, MARZIA FATHIMA W/o. MOULALI (old name) Resident of Flat NoT-3, 3rd Floor, Nanda Towers, Opp. SS Convension, Labbipet, Vijayawada, NTR District, Andhra Pradesh-520010. My Name has been changed to **MARZEYA FATHIMA W/o. MOULALI (New name)**.Hereafter my name is known as **MARZEYA FATHIMA W/o. MOULALI.**

CHANGE OF NAME

I, MAMIDI ROOPVEERA MANI NDRANATH VENKTASATYAJAGANATH S/o. LAKSHM I VENKATA KRISHNA RAO (old name) D.No.11-60-3, Pulipati Vari Street, MVR Building, One Town, Vijayawada, NTR District, Andhra Pradesh-520001. My Name has been changed to **MAMIDI ROOP VEERA VENKATA SATYA JAGANATH MANINDRANATH S/o. LAKSHM I VENKATA KRISHNA RAO (New name)**.Hereafter my name is known as **MAMIDI ROOP VEERA VENKATA SATYA JAGANATH MANINDRANATH S/o. LAKSHM I VENKATA KRISHNA RAO.**

బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - గుడివాడ : అసంఘటిత కార్మికులకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం కొండంత అండని పండ్ల వర్తక సంఘ అధ్యక్షుడు గోకరకొండ బలరాం అన్నారు. బుధవారం స్థానిక పోస్టల్ కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పండ్ల వర్తక సంఘ సభ్యురాలు పూడి బుజ్జి కుటుంబ సభ్యులకు జీవనజ్యోతి బీమా యోజన పథకం చెక్కును పండ్లవర్తక సంఘ అధ్యక్షుడు బలరాం, పోస్టల్ శాఖ అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాన్ని కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్ ముత్యాల శ్రీనివా సరావు, అసిస్టెంట్ సూపరిం టెండెంట్ వెంకట్రావు, ఐపిఓ బి.విజయ్, ఐపిపిబి మేనేజర్ గణేష్, గుడివాడ పండ్ల వర్తక సంఘ నాయకులు పెద్ది కిషోర్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల ఆధ్వర్యంలో మహిళలకు చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పు ధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై కెవికెలో మూడు రోజుల శిక్షణా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మొదటి రోజులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ డి. సుధారాణి మాట్లాడుతూ చిరుధాన్యాలలో పోషకాలు ఎక్కువ గా ఉండి ఆరోగ్యానికి ఏంతో మేలు చేస్తాయి కాబట్టి మహిళలు ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా వివిధ రకాల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ పైన నైపుణ్యం సాధించి చిన్న కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకొని ఆర్థికాభివద్ధిని సాధించవచ్చు అని తెలిపారు. గహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కష్ణవేణీ చిరుధాన్యాలు, తణధాన్యాలు, పప్పు ధాన్యాలలో లభించే పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను, రోజువారీ ఆహారం లో వీటి ప్రాముఖ్యతను, వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులను వివరించి, మిక్స్ డ్ అటుకుల లడ్డూ, రైస్ బ్రాన్ లడ్డు తయారి విధానాన్ని వివరించి తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డా. వి మంజువాణీ, డా. కె .రేవతి, డా. యం. వెంకట లక్ష్మి, ఘంటశాల పాలెం గ్రామ మహిళలూ పాల్గొన్నారు.

భారతీయ స్టేట్‌బ్యాంక్
పటమటలంక బ్రాంచి, విజయవాడ. ఫోన్: 9494671677

బకాయిదారుల బంగారు నగలు బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులకుతమ బంగారు ఆభరణాలు బ్యాంక్ సందు కుదవ బెట్టి తీసుకున్న అప్పులను మరియు ఇతర ఋణములను (రిజిర్వు బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా) తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనల ప్రకారం **ది.29-03-2024, శనివారం సాయంత్రం 4 గం॥లకు** బ్యాంక్ ఆవరణ యందు బహిరంగ వేలము వేయబడును.

క్ర. సం.	ఖాతాదారుని పేరు	అకౌంట్ నెం.	స్థూల బరువు గ్రాములలో	నికర బరువు గ్రాములలో
1	పిడిగేయ మహాలక్ష్మి, తండ్రి: నరసింహారావు	42475802456	33.58	30.00

ముఖ్య నియమ నిబంధనలు : 1) వేలం పాటలో పాల్గొనదలచినవారు రూ.10 వేలు ధరావత్తు చెల్లించవలెను. **2)** బంగారు నగల నాణ్యతకు, బరువుకు బ్యాంక్ వారి పూచీ ఏ మాత్రం ఉండదు. **3)** వేలం వాయిదా గాని, రద్దు చేయుటగాని, తిరస్కరించుటగాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. **4)** వేలంలో పాట పాడినవారు పాడిన మొత్తం చెల్లించి బంగారు నగలను తీసుకొని వెళ్ళ వలెను. **5)** వేలంలో పాల్గొనవారు తప్పనిసరిగా ఏదేని ప్రభుత్వ గుర్తింపుకార్డు మరియు జిరాక్స్ కాపీని సమర్పించవలెను. **6)** గతంలో ఋణగ్రహీతలకు జారీచేసిన నోటీసులకు (అవి ఏ కారణం చేతనైననూ తిరిగి వచ్చిననూ) దీనినే అఖరి నోటీసుగా భావించవలసినది. **7)** పై ఖాతాదారులు ఏవరైనామరణించిననూ వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించగలరు.

తేది: 26-03-2025, ప్రదేశం: విజయవాడ **సం/- చీఫ్ మేనేజర్, పటమటలంక బ్రాంచి**

పాస్టర్ ప్రవీణ్ హత్యపై నిరసన

ప్రజాశక్తి-గన్నవరం : తూర్పుగోదావరి జిల్లాలో పాస్టర్ ప్రవీణ్ హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించా లని కోరుతూ బుధవారం గన్నవరంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచేటి మురళి మాట్లాడుతూ.. దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాస్టర్ల మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వం ఇలాంటి ఘటనలపై సీరియస్ గా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** స్థానిక శ్రీలంక కాలనీ సీయోను ప్రార్థన మందిరంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల సంతాప సభ ఏర్పాటు చేశారు. మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ రాజేష్ మాచవరపు, పెనమలూరు నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ వి. జాన్ క్రాస్ , ఉయ్యూరు మండల పాస్టర్ ఫెలోషిప్ కోశాధికారి పి రాజేష్ తదితర క్రైస్తవ సంఘ కాపరులు పాల్గొన్నారు.

గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన తెలుపుతున్న దళితులు

తల్లిదండ్రులను చంపిన వ్యక్తికి జీవిత ఖైదు

ప్రజాశక్తి - గంపలగూడెం : తల్లిదండ్రులను చేతులారా హత్య చేసిన కేసులో కుమారునికి జీవిత ఖైదు విధించినట్లు గంపలగూడెం ఎస్సై ఎస్.శ్రీనివాస్ తెలిపారు. తిరువూరు కోర్టు కానిస్టేబుల్ నాగుల జమలారావు ఇచ్చిన సమాచారం మేరకు కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చింతల నర్వ శివారు గ్రామమైన చెన్నవరంలో ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన మరీదు వెంకటేశ్వర్లు 2006లో తన తండ్రిని హత్య చేయగా, 2023లో తల్లిని కూడా తానే హత్య చేశాడని తెలిపారు. ఈ విషయమై నమోదైన కేసు తిరువూరు కోర్టులో కొనసాగుతుండగా, బుధవారం తుది తీర్పు వెల్లడించినట్లు చెప్పారు. బుధవారం జరిగిన వాదనలలో సాక్షుల మేరకు నేరం రుజువు కావడంతో ముద్దాయి వెంకటేశ్వర్లుకు జడ్జి నాగ శైలజ ఐపిసి సెక్షన్ 32 ప్రకారం రూ.వెయ్యి జరిమానాతో పాటు యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు వివరించారు.

మరమ్మతు పనులు పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 10 వ వార్డు పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి బోరు మరమ్మతు పనులను బుధవారం పరిశీలించారు. మున్సిపల్ చైర్పన్ మండవ కృష్ణ కుమారి మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య ఎక్కడ ఉండకూడదని అవసరమైన ఏరియాలో ట్యాంకర్లు పంపించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గోపు పూర్ణ, రాటకొండ రమణ ,రంగారావు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

ప్రజాశక్తి - తిరువూరు : మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాస మని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం తిరువూరు జామియా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందుకు ఎంఎల్ఎ హాజరయ్యారు. ఉపవాస దీక్ష ఉండే ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయటం అల్లాను ఆరాధించడమేనని ఎమ్మెల్యే తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం అంతా ముస్లిం సోదరులు ఉపవాసం భక్తిశ్రద్ధలతో నమాజ్‌ను ఆచరిస్తారని, నెల అంత దానధర్మాలు చేయడం వల్ల అల్లాను ప్రసన్నం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జామియా మసీదు ప్రెసిడెంట్ మొహిద్దీన్, కార్యదర్శి గౌస్ ఉద్దీన్, వార్డు కౌన్సిలర్ షేక్ అబ్దుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఈలప్రోలు పేద ప్రజలకు ప్రభుత్వ కేటాయించిన కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ ఎఇ మోస్మీ బుధవారం ప్రారంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన కాలనీ వాసులను అభినందించారు. చలివేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టిలో నీరు అత్యంత విలువైనదని, వేసవికాలం ఏ ఒక్కరూ తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదని కాలనీ వాసులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వర్తించాలని కోరారు. మూగ జీవులకు కూడా వేసవిలో తాగునీటిని ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కూడా నాలుగు చలి వేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

బహిరంగ వేలం పాట పూర్తి

వేలం పాటకు హాజరైన అధికారులు, నిర్వాహకులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత 2023లో మొదటిగా ఆశీలు వసూలుకు వేలంపాట నిర్వహించారు. ఈ టెండర్ ను రూ.10.25 లక్షలకు కౌన్సిలర్ సోదరుడు దక్కించుకోవడం జరిగింది. అయితే చిరు వ్యాపారం దోచుకోవడానికి ఏకపక్షంగా టెండర్ ప్రక్రియ నిర్వహించారని ఏకపక్ష ఆశల టెండర్‌ను రద్దు చేయాలని, నాడు టిడిపి ఫిర్యాదులు చేసింది. దీంతో ఏడాదిలో రెండు నెలలు మాత్రమే వసూళ్ళ కొనసాగాయి. అప్పటి టిడిపి నేతలు విమర్శలతో వైసిపి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ రెండు నెలలు మిగిలి ఉన్న ఆశీలను రద్దు చేశారు. నేడు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఆశీలు వసూలు చేయాలని మున్సిపల్ శాఖ భావించి, ఆశీలు వసూలు టెండర్ ప్రక్రియకు మరల శ్రీకారం చుట్టింది. టెండర్ ప్రక్రియ ఆహ్వానం పలుకుతూ పట్టణంలో టాంటాం వేయించారు. బుధవారం జరిగిన టెండర్ బహిరంగ వేలంపాటలో బాడిశ నాగరాజు (రూ.11,30,000), అడపా దుర్గాప్రసాద్ (రూ.11.20 లక్షలు), కొక్కిలిగడ్డ జగన్మోహన్‌రావు (రూ.11,10లక్షలు), వడ్లమూడి శ్రీనివాసరావు (రూ.11లక్షలు) పాల్గొని, బాడిశ నాగరాజు మార్కెట్, కూరగాయల మార్కెట్, రోడ్డు మార్జిన్లు నుండి ఆశీలు వసూలు చేసుకునే గుత్త హక్కును పొందారు. ఆశీలు వసూలు ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు గడువుగా నిర్ణయించినట్లు కొండపల్లి పురపాలక సంఘం కమిషనర్ రమ్య కీర్తన తెలిపారు. మున్సిపాలిటీ యాక్ట్ పరిధిలోనే ఈ వసూళ్లు కొనసాగించాలని తెలిపారు. పరిధి దాటి వసూళ్లకు పాల్పడితే చర్యలు చేపడతామని తెలిపారు. దీంతో కొండపల్లి పురపాలక సంఘం పరిధిలో ఆశీలు వసూలు చేసుకు నేందుకు రంగం సిద్ధం చేశారు. అయితే చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వద్ద ఆశీలు వసూలును టీడీపీ కౌన్సిలర్లు వ్యతిరేకిస్తుండటంతో ఆశీలు వసూలుపై ఉత్కంఠ నెలకొంది. నాడు ఆశీలు రద్దు చేసిన ఎమ్మెల్యే, ప్రస్తుతం ఆశీలు వసూలు చేయడంపై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని జామ (పెద్ద) మసీదు నందు రాజస్థార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రొప్రైటర్ మహమ్మద్ హఫీజ్ మిత్ర బందం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం మత పెద్దలు, హఫీజ్ మిత్ర బందం తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ అధ్యక్ష పదవికి ఎన్నిక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవికి గురువారం ఎన్నికజరగనుంది.వైసిపి తరపున మెజారిటీ ఎంపిటిసి సభ్యులు వున్నారు. వైసీపీ పార్టీ అధిష్టానం మేరకు కమ్మవారిపాలెం ఎంపిటిసి సభ్యురాలు పెసరమల్లి రమాదేవి ఎం పి పి గా ఎన్నిక కానున్నారు. గతంలో ఎంపిపి గా పని చేసిన అరిగెల సుందరమ్మ వైసీపీ పార్టీ ఒప్పందం ప్రకారం రెండున్నర సంవత్సరాలు పని చేసి పదవికి రాజీనామా చేశారు. అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంత వరకు వైస్ ఎంపిపి ఆకుల హనుమంతరావు సంవత్సరం పైగా ఎంపిపిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం తో గురువారం ఎన్నిక జరగనుంది. నందిగామ ఆర్ డి ఓ బాలకృష్ణ, తహశీల్దార్ సురేష్, ఎంపిడిఓ శ్రీనివాసరావు సమక్షంలో గురువారం ఎంపిపి ఎన్నిక జరగనుంది.

నేడు బార్ అసోసియేషన్ ఎన్నికలు

నందిగామ పట్టణంలో గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలు హోరాహోరీగా జరగనున్నాయి. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి న్యాయవాది బాబు విద్యాసాగర్ , న్యాయవాది పీవీ నరసింహారావు మధ్య గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో బాబు న్యాయవాది విద్యాసాగర్ ప్యానెల్ తరపున నలుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నందిగామ బార్ అసోసియేషన్ లో న్యాయవాదుల ఓట్లు 153 ఉన్నాయి. ఈ ఎన్నికలకు ప్రధాన అధికారిగా శర్మ సహాయ అధికారిగా వేల్పుల ప్రభాకర్ రావు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు జరుగుతుందని నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు తెలిపారు. షాపులు మూసి వేసి సహకరించాలని కోరారు.

విటిపిఎస్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీస్ రేట్ కార్మికుల్ని సియల్స్‌గా గుర్తించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు 18 నెలల ఏరియర్స్ బకాయిలు విడుదల చేయాలనే ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) బృందం ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ఇంక్రిమెంట్ ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను అన్ స్కిల్డ్ ను సెమీ స్కిల్డ్‌గా, సెమీ స్కిల్డ్‌ను స్కిల్డ్‌గా, స్కిల్డ్ ను హైస్కిల్డ్ గా మార్చాలని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. యాష్ పొల్యూషన్ నివారణకు చర్యలు తీసుకోవాలని, బోర్డు హాస్పటల్లో సి ఎల్స్‌కు వైద్య సౌకర్యం కల్పించాలని, మహిళలకు పని ప్రదేశాల్లో టాయిలెట్స్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని, క్యాంటీన్లు కార్మికులందరికీ నాణ్యమైన అల్పాహారం, భోజనం ఏర్పాటు చేయాలని, భద్రత ప్రమాణాలు పాటించాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.మహేష్, ఉపాధ్యక్షులు ఎస్.పాపయ్య, జాయింట్ సెక్రెటరీ ఎస్కే సులేమాన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ సెక్రెటరీ కె.వాసు దేవన్, ఇ.కొండలరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎంఎల్ఎ సౌమ్య

వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం కాకాని నగర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందరంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్నా గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని రెవిన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బార్‌లో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణబాబు, తహసిల్దార్ సురేష్, కూటమి నేతలు అధికారులు పాల్గొన్నారు.

4 నుండి ఉచిత పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షా తరగతులు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఎస్ఎఫ్ఐ విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిసెట్ కోచింగ్ సెంటర్ సంబంధించిన గోడపత్రికను బుదవారం ఎస్ఆర్ఆర్ ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తుందని అంతేకాకుండా విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌కు కోచింగ్ నిర్వహిస్తున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష పాలిసెట్ కోసం ఎదురు చూస్తున్నా విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 3వ తేది నుంచి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కోచింగ్ గత 10 సంవత్సరాలుగా ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులచేత క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా స్టడీ మెటీరియల్స్ కుడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు మాధవ్, కుమార్ స్వామి, నగర నాయకులు ప్రణీత, ఒజస్విన్, శివాని, వంశి తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న దాతలు

ఆర్థికసాయం

ప్రజాశక్తి - తిరువూరు : ఇటీవల మరణించిన వృద్ధురాలికి తిరువూరు పద్మశాలీ సంఘం సభ్యులు బుధవారం ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల మరణించిన తిరువూరు రాజుపేటకు చెందిన బూదాటి సత్య నారాయణ భార్య నాగమణికి కుటుంబ అవసరాల నిమిత్తం రూ.50 వేలు అందజేసినట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు స్వర్గం నాగేశ్వరరావు, పర్వతం రామారావు తెలిపారు. సంయుక్త కార్యదర్శి రామారావు, కోశాధికారి అవ్వారి శౌరి సంఘం సభ్యులు నాగమణికి ఆర్థికసాయాన్ని ఆమె ఇంటి వద్ద అందజేశారు.

బీమా ఉద్యోగుల సమస్యలపై జనార్ధన్ పోరాటం

• సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అభ్యుదయవాది ఆర్.జనార్ధన్ బీమా ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలపై పోరాడారని, పెన్షనర్ల సంఘాలకు స్ఫూర్తిగా నిలిచారని పలువురు వక్తలు కొనియాడారు. జనార్ధన్ అభ్యుదయ, మానవతా సేవా కార్యక్రమాలు అనుసరణీ యమన్నారు. ఆల్ ఇండియా ఇన్సూ ె ంన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మచిలీ పట్నం డివిజన్ అధ్యక్షులుగా, ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ సహాయ కార్యదర్శిగా, డివిజన్ అధ్యక్షులుగా రెండు దశాబ్దాలకు పైగా సేవలందించి ఈ నెల 7న తుదిశ్వాస విడిచిన ఆర్. జనార్దన్ సంస్మరణ సభ స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు .ఐసిఇయు, ఐసిఆర్ఎ సంయుక్తంగా నిర్వహించిన ఈ సభకు జె.సుధాకర్ అధ్యక్షత వహిం చారు. జనార్దన్ కుమారుడు రఘు, ఎల్ ఐసి యూనియన్ జోనల్ సంయుక్త కార్యదర్శి జి. కిషోర్ కుమార్, ఎల్ఐసి పెన్షనర్ల నాయకులు బిహెచ్వీఎల్. రాధాకష్ణమూర్తి, కుటుంబ సభ్యులు, పలు సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. 1953లో మచిలీపట్నం ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీలో ఉద్యోగిగా చేరి బీమారంగ జాతీయకరణ, ఆటోమేషన్ వ్యతిరేక పోరాటాల్లో, బీమా ఉద్యోగుల కార్యక్రమాల్లో, ఉద్యమాలలో జనార్ధన్ చురుకైన పాత్ర పోషించారని వక్తలు కొనియాడారు. మచిలీపట్నంలో మారుతీ వ్యాయా మశాల స్థాపకునిగా, రామకృష్ణ మిషన్ వ్యవస్థాపక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి.వాసు, ఏ.శ్రీనివాసరావు, ఎట్కు. స్వామినాధ్, బి హెచ్ మాధుర్, పి నాగయ్య సిహెచ్.బ్రహ్మయ్య, ఎస్. గోవర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ సహకారంతో గ్రామంలో నూరుశాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కషి చేస్తున్నట్లు సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి తెలిపారు. బుధవారం చల్లపల్లిలో ఉపాధి పథకం నిధులు రూ.నాలుగు లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, వార్డ్ సభ్యులు మీర్ రిజ్వాన్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పీ.ఎన్.వీ వంశీకష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

మోపిదేవి మండల సిపిఎం కార్యదర్శిగా రాజశేఖర్

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల కమిటీని సిపిఎం జిల్లా నాయకుల పర్యవేక్షణలో ఎన్నుకు న్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయ ణరావు, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు పంచకర్ల రంగారావు పర్యవేక్షణలో మండల సిపిఎం శ్రేణులతో గుంటూరు బాపనయ్యకు నివాళులర్పించి మోపిదేవి మండల కొత్త కమిటీని ప్రకటించారు. మండల సిపిఎం కార్యదర్శిగా చిరువెళ్ల రాజశేఖర్, కమిటీ సభ్యులుగా మరీదు సురేష్ బాబు, బెజవాడ నాగేశ్వరావు, కర్ర వెంకటేశ్వరావు, పులివర్తి నాగమల్లేశ్వరరావు, సహదేవుడు, బండి నిర్మల, కొమ్ము జయరావులు నియమించారు.

నైపుణ్యం పెంచుకుంటేనే భవిష్యత్తు

• కెయు ఉపకులపతి ఆచార్య రాంజీ

మాట్లాడుతున్న ఉపకులపతి రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : విద్యార్థులు, యువత ఎప్పటికప్పుడు తమ నైపుణ్యంను మెరుగు పరుచుకుంటేనే భవిష్యత్‌లో రాణిస్తారని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. బుధవారం కెయూ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యములో వారం రోజులుగా నిర్వహిస్తున్న సిఆర్‌టి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్ర మంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులలో నైపుణ్యం పెంపొందిం చేందుకు విశ్వవిద్యాలయం ఆన్లైన్‌లో కూడా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటా మన్నారు. విద్యార్థులు, యువత చదవడం, వినడం ద్వారా చాల తెలుసుకోవచ్చని, ఆ అలవాటును దిన చర్యగా మార్చు కోవాలన్నారు. త్వరలో విశ్వవిద్యా లయంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తామని చెప్పారు. క్యాంపస్ లో ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థికి మూడు ఉద్యోగాలు అందుబాటులో వుంటాయినీ, బయటకు వెళితే ఒక్కో ఉద్యోగానికి వెయ్యి మంది పోటీ పడాల్సి వుంటుందని గుర్తుంచుకోవాలన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, డీన్ ఆచార్య వై కే సుందర కష్ణ, ఆచార్య దిలీప్, అతిథి ఉపన్యాసకులు డా. దిట్టకవి వెంకటేశ్వరరావు (డివిఆర్), ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రం ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : వేసవి తీవ్రత నుండి చలివేంద్రాల ద్వారా బాటసారిలకు దాహార్తి తీరి ఉపశమనం కలుగుతుందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటర్ వద్ద మాజీ మంత్రి కీర్తిశేషులు మండలి వెంకటకష్ణారావు జ్ఞాపకార్థం విజయ్ కష్ణ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మత్తి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత మండ లి వెంకట కష్ణారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ ట్రస్ట్ సొసైటీ జిల్లా నాయకులు వంగర శేషగిరిరావు, అవనిగడ్డ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుడివాడ శేషుబాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు పాల్గొన్నారు

17 మందికి కారుణ్య నియామకపత్రాలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగ విధులు బాధ్యతాయుతంగా అంకితభావంతో నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక సూచించారు.బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నగరంలోని వారి చాంబర్లో 17 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అందులో 12 మంది జూనియర్ అసిస్టెంట్లుగా, మరో 5మంది టైపిస్టులుగా నియమితులయ్యారు. జిల్లాలోని ఉపాధ్యాయులు పంచాయతీ రాజ్ ఉద్యోగులు 17 మంది విధి నిర్వహణలో ఉంటూ మరణించడంతో వారి వారసులకు నియామక పత్రాలు అందజేసి నట్లు జడ్పీ చైర్ పర్సన్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ కన్నమ నాయుడు, డిప్యూటీ సీఈవో ఆనందకుమార్ జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

డిఎస్‌సిలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో గల బి.సి, ఈ.డబ్ల్యు.యస్. (ఇ.బి.సి.)లకు చెంది డియస్‌సి -2025 రిక్రూట్ మెంట్ పరీక్షలకు ఆన్లైన్లో ఉచిత శిక్షణ పొందుటకు టెట్ పరీక్షలలో అర్హత పొందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి జి.రమేష్ తెలిపారు. జిల్లాకు 220 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చుటకు అవకాశం ఉందని, ఇప్పటి వరకు మొత్తం 18 దరఖాస్తులను స్వీకరించామన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కుల ధవీకరణ పత్రం, ఆదాయ ధవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్ మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించిన ధ్రువ పత్రములు సమర్పించాలన్నారు. దరఖాస్తులు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికరత అధికారి, కష్ణాజిల్లా, మచిలీపట్నం వారి కార్యాలయంలో పొందాలన్నారు.

కళ్యాణ వేదిక ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. స్థానిక పాత గన్నవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన కల్యాణ వేదిక ప్రారంభోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకటబాలవర్ధనరావుతో కలిసి కల్యాణ వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ జాస్తి చౌదరయ్య, సుశీలదేవి సౌజన్యంతో అమ్మవారి భక్తుల సహాయ, సహకారాలతో కల్యాణ వేదికను సకల సౌకర్యాలతో నిర్మించడం అభినందనీయమని అన్నారు. శ్రీలక్ష్మీతిరుపతమ్మ కల్యాణ వేదికకు తనవంతుగా రూ.2 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అమ్మవారి కల్యాణ వేదిక నిర్మాణానికి సహకరించిన ప్రతిఒక్కరికి ఆలయ కమిటీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ కతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. తహసీల్దారు కె. వెంకటశివయ్య. వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, ఉప సర్పంచి పాలడుగు నాని. ఏఎంసీ మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాదరావు పాల్గొన్నారు.

సేంద్రీయ సాగుపై అవగాహన

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని పెదలింగాల గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో సేంద్రీయ సాగు విధానంపై వ్యవసాయ, ఉద్యాన శాఖ, డ్వాక్రా సంఘాల సిబ్బందితో ఏకీకత కార్యాచరణపై సమావేశం బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నిమ్మగడ్డ రమాదేవి మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో పీఎం డిఎస్ (32 రకాల వితనాలు కిట్లు) వేయడం ద్వారా భూమి గుల్లబారి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు.తద్వారా భూమిలో మొక్కలకు ఉపయోగపడే సూక్ష్మ జీవుల అభివద్ధి జరుగుతుందన్నారు.పెరటిలో కూరగాయల పెంపకం, సేంద్రియ పద్ధతులతో చేపట్టాలని కోరారు. సేంద్రియ విభాగ, ఎన్ ఎఫ్ ఏ గోళ్ళ గంగరాజు, డ్వాక్రా సంఘాల వివోఏలు, వ్యవసాయ విభాగ సిఆర్పిలు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ

వినతులు స్వీకరిస్తున్న ఎంఎల్ఎ బోడే ప్రసాద్

ప్రజాశక్తి-కంకిపాడు : తాడిగడప మున్సిపాలిటీ కార్యాలయంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ప్రజా దర్బార్ బుధవారం నిర్వహించి స్థానికుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న నాలుగు సంవత్సరాలలో తాడిగడప మున్సిపాలిటీని అభివద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, తెలుగుదేశం పార్టీ తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, కూటమి నాయకుడు ప్రజలు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణకే ఆపరేషన్ గరుడ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో గరుడ అధికారుల బృందాలతో పట్టణంలోని పలు మందుల షాపులు, మందుల ఏజెన్సీలపై రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా నిర్దేశానుసారం ఈగల్ టీమ్ ఐజీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రగ్స్ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో టీమ్‌గా ఏర్పడి డ్రగ్స్ దుర్వినియోగంపై మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీలపై దాడులు నిర్వహించామని ఈగల్ (ఎలైట్ యాంటీ-నార్కొటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) అధికారి ధనుంజయ నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ ఆదేశాలతో, హోంమంత్రి వంగలపూడి అనిత సూచనలకు అనుగుణంగా ఆపరేషన్ గరుడను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర డిజిపి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేటలో మందుల షాపువద్ద పాత్రికేయులతో ఈగల్ సిఐ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ ఈ తనిఖీలకు ఆపరేషన్ గరుడ అని పేరు పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడను నిర్వహించినట్లు తెలిపారు. ఆపరేషన్ గరుడలో భాగంగా ముందుల షాపులో ఆకస్మిక తనిఖీ చేసినట్లు తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై, మందులకు సరిగా బిల్లులు ఇవ్వని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులు తమలోని ప్రతిభను చాటాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు తమలో దాగిఉన్న ప్రతిభను చాటుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ జీఎస్టీ స్పెషల్ కమిషనర్ నూతులపాటి సౌమ్య అన్నారు. పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఇన్‌కెండో-2కె25 మెగా ఈవెంట్‌ను బుధవారం ఉదయం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈవెంట్‌లో రాష్ట్ర స్థాయి పోటీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దాదాపు 30 కళాశాలల నుండి 450 మంది వివిధ ఇన్ఫార్మల్ ఈవెంట్లలో పాల్గొన్నారు. ఫార్మల్ ఈవెంట్లు క్విజ్, దలాల్ స్ట్రీట్, మైండ్ ఇట్, ఫైనాన్షియల్ అనలిస్ట్, ఐపీఎల్, మిస్టర్ అండ్ మిసెస్ ఇన్‌కెండో, డ్యాన్స్ తదితర అంశాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, వాణిజ్య శాఖ విభాగాధిపతి కె.నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన కార్యక్రమంలో విజేతలు, రన్నర్లను సత్కరించి బహుమతులు అందజేశారు.

వాటర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన, వత్సవాయిలో గ్రామ పంచాయతీ, సచివాలయం ప్రాంగణంలో వేసవికాలం దృష్ట్యా నిత్యం వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు వారి పొట్టి శ్రీరాములు సేవా ట్రస్ట్ ఆర్థిక సహకారంతో రూ.9,500ల విలువైన వాటర్ కూలర్ (వోల్టాస్ వాటర్ డిస్పెన్సర్)ను తొండెపు రవికుమార్ (తొండపు కిషోర్ కుమార్, కుమారుడు, బొగ్గవరపు రాజారావు అల్లుడు) చేతుల మీదగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి గ్రామ సర్పంచ్ భూక్యా సీతమ్మ, ఇఒ చాంద్ భాషా, పంచాయతీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో వాగ్వాదాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పాత బిల్లులు చెల్లించకుండా కొత్త బిల్లులను చెల్లించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఎంపిటిసి సభ్యురాలు వేమా రోజా తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. కంచికచర్ల మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీడీవో బిఎం లక్ష్మికుమారి ఆధ్వర్యంలో, ఎంపీపీ షేక్ మలక్ బషీర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో ఎంపీటీసీ సభ్యురాలు వేమా రోజ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన పనులకు నేటివరకు కూడా బిల్లులు చెల్లించకపోవడంతో సమావేశంలో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సమావేశంలో కొంత సేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. వడ్డీలకు అప్పులు తెచ్చి మండలంలో వివిధ పనులు పూర్తి చేయడం జరిగిందని, బిల్లులు చెల్లించడంలో జాప్యానికి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. టిడిపి ఎంపీటీసీ సభ్యులు వెంపరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బిల్లులు చేసిన కాంట్రాక్టర్లకు సంవత్సరాలు గడిచిన గత్యంతరం లేకపోవడంతో కోర్టుకి వెళ్లినా బిల్లులు చెల్లించుటలేదన్నారు. గత ప్రభుత్వంలో చెల్లించాల్సిన బిల్లులు తప్పకుండా కొత్త సంవత్సరంలో ఏప్రిల్ తర్వాత చెల్లింపులు జరుగుతాయని పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్ వివరణ ఇచ్చారు. మంచినీటి ఎద్దడి నివారణ కోసం ప్రతి గ్రామంలో బోరు పంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ మలక్ బషీర్ చెప్పారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 15వ ఆర్థిక సంఘ నిధులతో లక్షలాది రూపాయలను మంజూరుచేసినట్లు ఎంపీపీ తెలిపారు. కల్వర్టులు సిసి రోడ్లుకు నిధులను మంజూరు చేశామన్నారు. ఉపాధి హామీ పనులకు గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గొట్టుముక్కల గ్రామంలో నిర్మించిన పాలశీతల కేంద్రానికి సంబంధించిన బిల్లులను చెల్లించాలని ఎంపిటిసి గుదే సరస్వతి అధికారులను కోరారు. ఎంపీడీవో లక్ష్మి కుమారి, తహశీల్దార్ వేమూరి మానస, ఈవో పి ఆర్ డి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

విటిపిఎస్ కల్చరల్ అసోసియేషన్ విజేతలకు అభినందన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ ఆధ్వర్యంలో ఇటీవల గుంటూరులో నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీల్లో విటిపిఎస్ కల్చరల్ అసోసియేషన్ తరపున పాల్గొని గెలుపొందిన విజేతలకు డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ (ఒఅండ్ఎం), టి.నాగరాజు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులందరూ ఇలాంటి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని తెలిపారు. తద్వారా మానసిక ఉల్లాసాన్ని పొంది వారు నిర్వహించు విధులలో మరింత ఉత్సాహంగా పనిచేసి సంస్థకు వన్నె తేవాలని ఆయన ఆకాంక్షించారు. కళల పట్ల తమకున్న ఆసక్తిని, ప్రదర్శించి ఉత్తమ బహుమతులు గెలుచుకున్న కళాకారులందరినీ ఆయన అభినందించారు. రాష్ట్రస్థాయి నాటికల పోటీలలో డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ కల్చరల్ టీం ఇంద్రప్రస్థ అనే నాటికను ప్రదర్శించి, ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించింది. ఈ నాటికలో ఉత్తమ నటనను ప్రదర్శించిన వారిలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఎనర్జీ మేనేజర్ భూక్య హరి, ఎఇ సిహెచ్.రమేష్, ఎం.మోహన్ ఉన్నారు. విటిపిఎస్ కల్చరల్ అసోసియేషన్‌కి అనాది కాలంగా సేవలందిస్తూ వస్తున్న ప్రముఖ దర్శకులు కవి (పిఎన్ఎమ్) ఈ నాటికకు దర్శకత్వం వహించారు. పాటల పోటీల విభాగంలో వెంకట్రావు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారు. సంగీత వాయిద్యాల పోటీల్లో ఎఇ సుమలత, కాంగోని ప్లే చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి రెండో బహుమతి సాధించారు. ఏకపాత్రాభినయం (మోనో యాక్షన్)లో దుర్యోధనుని పాత్ర అద్భుతంగా ప్రదర్శించిన కళాకారులు సిహెచ్.రమేష్ ప్రత్యేక బహుమతి సాధించారు. చదరంగం పోటీల్లో గంగా బాయ్ తృతీయ బహుమతి సాధించారు. ఈ సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న కళాకార బృందానికి వెంకటరమణ మేనేజర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంటిటిపిఎస్‌కు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన విటిపిఎస్ కళాకారుల బృందానికి, యాజమాన్యంతో పాటు ఉద్యోగులు, కార్మికులు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

మిర్చికి రూ.2వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలి

ప్రజాశక్తి - వత్సవాయి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా మిర్చి క్వింటాకు రూ.2 వేలకు గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండెపూడి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వత్సవాయి తహశీల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన రైతులు, కౌలు రైతులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఎకరానికి మిర్చి పంట వేయాలంటే కౌలు కలుపుకొని రెండు లక్షలు వరకు ఖర్చవుతుందని తెలిపారు. గత సీజన్లో క్వింటా మిరపకాయలు రూ.25 వేలు అయితే ఈ సంవత్సరం రూ.10వేలు కూడా ధర పలకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా కొనుగోలు చేయాలని మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని తెలిపారు. రైతు సంఘం మండల కార్యదర్శి తమ్మినేని రాంబాబు మాట్లాడుతూ పార్లమెంటు ఎంపిలు 2023 సంవత్సరం నుంచి పెంచిన జీతాలు తీసుకోవటం చాలా దారుణం అని రైతుకు మాత్రం గిట్టుబాటు ధర కల్పించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని, అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, ప్రజా సంఘాల నాయకులు కంచర్ల కొండయ్య కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు కందూరి కోటయ్య, బొల్లా శ్రీనివాసరావు, మురళి, కనకపుడి పటేల్, మల్లికార్జున, తులసి అప్పారావు, కూరపాటి వెంకటి, సోమ రవి, మాడుగులు జయరాజు, డివైఎఫ్ఐ నాయకులు ఏసుపోగు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మిర్చి రైతులు

ఫ్లిప్‌కార్ట్ కూల్ ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వేసవి వేడి నుండి చల్లదనం కోసం ఫ్లిప్ఎ కార్డు ర సాటిలేని ఆఫర్‌లను మిళితం చేసి 'ఏసి డీల్స్ సో గుడ్, రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది అని సంస్థ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు. నగరంలోని ఓ హొటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు , కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి, చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ. 26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ. 1,999 నుండి ప్రారంభమయ్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్‌లు రూ. 3,999 నుండి ప్రారంభమయ్యే కూలర్‌ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. గహాలకు సరసమైన, విద్యుత్ ఆదా చేసే చల్లదనపు పరిష్కారాలను అందుబాటులోకి తీసుకురావటం లక్ష్యమన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని నేడు దీక్ష

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక కట్టలేరు బ్రిడ్జి నిర్మించాలని మండల సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ఉదయం 8 గంటల నుండి నిరసన దీక్ష చేపడుతున్నట్లు గంపలగూడెం సిపిఎం మండల కార్యదర్శి మద్ది రెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా మైకు ప్రచారం నిర్వహించి, జరగనున్న ఈ నిరసన దీక్షలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత 6 సంవత్సరాల నాడు శిథిలావస్థకు చేరి, అధిక వర్షాలకు ధ్వంసమైన ఈ వంతెన నిర్మాణ విషయమై నేటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

బోనాల పండుగ

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని మక్కపేట గ్రామంలో బుధవారం గంగమ్మ తల్లికి బుధవారం బోనాలు సమర్పించేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గంగమ్మ తల్లి 16 రోజుల పండుగ సందర్భంగా మహిళలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. మార్చి 10న గంగమ్మ తల్లి దేవాలయం గుడి ప్రతిష్ట నిర్వహించారు.

కంచికచర్లలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల గ్రామంలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ వ్యవసాయ శాఖ సహాయ సంచాల కులుకె శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పంట నమోదు అవశ్యకత, నేల సంరక్షణ, గురించి అవగాహన కల్పించారు. సబ్సిడీలో అందుబాటులో ఉన్న వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, రైతులకు సబ్సిడీ మీద తైవాన్ స్ప్రేయర్, ట్రాక్టర్ పరికరాల గురించి వివరించారు. మండల వ్యవసాయ ఆధికారి కె.విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు హనీష్ పాల్గొన్నారు.

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం దేవదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు జి.పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు సమక్షంలో దేవస్థానంలోని 10 హుండీలు తెరిచి లెక్కించారు. 3 నెలల 14 రోజులకు గానూ దేవస్థానం 9 హుండీలు ద్వారా రూ.21,42,764 లు, అన్నదాన సత్రం 1 హుండీ ద్వారా రూ.25,948 రూపాయలు మొత్తము రు. 21,68,712లు ఆదాయం సమకూరిన్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు తరుపున పి.రామ్ ప్రసాద్, హుండీల లెక్కింపులో పరిటాల శ్రీ దుర్గా శివ సాయి సేవా సంఘం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలని వినతి

మొవ్వలో...

బంటుమిల్లిలో..

ప్రజాశక్తి-మొవ్వ : ప్రజా చైతన్య యాత్రలో సేకరించిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సచివాలయంలో కార్యదర్శి ఎం సత్యనారాయణ మూర్తికి సిపిఎం నాయకులు, గ్రామస్తులతో కలిసి అర్జీని బుధవారం సమర్పించారు. మొవ్వ మండలం కాజ గ్రామపంచాయతీ లో ఎంఎం పల్లెలో 200 కుటుంబాలు సంవత్సరాల తరబడి జీవనం కొనసాగిస్తున్నారని, ఈ దళిత పేటకు రోడ్లు సరి లేనందున వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దళితపేటలో డ్రైనేజీ నిర్మాణం చేయాలని, తాగునీరు ప్రతిరోజు కుళాయిల ద్వారా వచ్చేలా చూడాలని, గ్రామస్తుల సంతకాల సేకరణతో కూడిన అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురారి రెడ్డి, దగాని రాయప్ప, గోకపై మోహనరావు, ప్రసాద్, అలెగ్జాండర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ప్రజాశక్తి-బంటుమిల్లి : ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బంటుమిల్లి మండలం పెందురు గ్రామంలో జగనన్న కాలనీలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సచివాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎంట్రపాటి శ్యాము, ఎంట్రా పార్థీ, రాంబాబు, శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ : అవుట్ ఫాల్ డ్రైన్ పనులు త్వరగా పూర్తి చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం టికిల్ రోడ్, పినమనేని పాలీ క్లినిక్ రోడ్, కృష్ణవేణి రోడ్, పటమట ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జరుగుతున్న డ్రెయిన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రానున్న వర్షాకాలంలో వర్షపు నీటి నిల్వలు రోడ్ల మీద నిలవకుండా సైడ్ కాలువలో నిరంతరాయంగా ప్రవహించేటట్లు అధికారులు డిసిల్టింగ్ పనులు ఎప్పటికప్పుడు చేసుకుంటూ ప్రతినిత్యం పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పటమట లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, కిచెన్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఉండేటట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సరఫరా, వాడుకునేటి సరఫరా నిత్యం అధికారులు పర్యవేక్షిస్తుండాలని, ఎండాకాలంలో ప్రజలకు కావాల్సిన అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. షమ్మీ, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-అవనిగడ్డ : కరాటే పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు మెడల్స్ సాధించి ప్రతిభ కనబరిచినట్లు అవనిగడ్డ సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లూర్ద్ మేరీ తెలిపారు. బుధవారం ఆమె పాఠశాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ నగరానికి చెంది న క్లాత్ మర్చంట్ అసోసియేషన్ స్కూల్ వారు నిర్వహిం చిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు మెడల్స్ సాధించారన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని చంద్రాల గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణా భివద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలను బుధవారం నిర్వహించారు. మేలు జాతి పశువుల పెంపకం, పాల దిగుబడిపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎన్ సి హెచ్. నరసింహులు పశు పోషకులకు తగు సూచనలు అందించారు. లింగ నిర్ధారణ, వీర్యము గురించి జిల్లా పశుగణాభివద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ కే శ్రీనివాస్ పశు పోషకులకు సూచనలను అందించారు. పశు బీమా పథకం వాటి వల్ల రైతులు పొందే ఉపయోగాల గురించి గుడివాడ డివిజన్ ఉపసంచాలకులు బెటర్ శ్రీ శ్రీనివాస్ వివరించారు. అందాల దూడల పోటీలలో గెలుపొందిన ప్రథమ ,ద్వితీయ, తతీయ నిలిచిన దూడలకు బహు మతులు అందజేశారు. చంద్రాల గ్రామ సర్పంచ్ కె అర్జున్ రావు,పెద్దలు అడుసుమిల్లి చిట్టిబాబు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి-చల్లపల్లి : డాక్టర్ బి. ఆర్ గురుకుల బాలికల జూనియర్ కళాశాల చల్లపల్లిలో 2025-26 విద్య సంవత్సరానికి గాను ఆరో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 6 తేదీ నుండి 13వ తేదీ వరకు వాయిదా పడినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.అరుణ కుమారి తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడలో పేద వర్గాల నివాసిత ప్రాంతాల్లో వసతుల కల్పనకు ప్రతిపాదనలతో రూ.86కోట్ల వ్యయంతో డిపిఆర్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. స్థానిక రాజేంద్రనగర్లో ఎమ్మెల్యే వెనిగండ్ల స్వగృహంలో పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.22.50 కోట్లతో త్రాగునీటి పంపిణీ నిర్వహణకు, పైపులైన్, నూతన ట్యాంకుల నిర్మాణ ప్రతిపాదనలు, రూ.10.90 కోట్లతో కనీస వసతుల కల్పనకు రూపొందించిన ప్రతిపాదనలు రూ.52.74 కోట్లతో పట్టణంలోని పెద్దవీధి, కొత్తపేట, ముబారక్ సెంటర్, కొత్తపేట, బైపాస్‌రోడ్డు, గుడ్‌మెన్‌పేట తదితర 13 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు, సీవరైజ్ మురుగు నీటి

శుద్ధి ట్యాంక్ నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టుగా రూపొందించిన అంచనాల ప్రతిపాదనలను గుడివాడ పట్టణ శాటిలైట్ మ్యాప్ నమూనా ద్వారా ఎమ్మెల్యే రాముకు అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ స్వామి నాయుడు, డి.ఇ పాండురంగారావు, మున్సిపల్ ఇంజనీరు ఏఎస్ఎన్ ప్రసాద్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గాంధీ కాంస్య విగ్రహ ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం సెంటరులో ప్రస్తుతమున్న మహాత్మాగాంధీ రాతి విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు రూ. 4.5 లక్షల విరాళాన్ని బుధవారం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు అందజేశారు. కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సంకల్పించారు. దానికి తోడ్పాటుగా ఆర్య వైశ్య సంఘం వంతుగా రూ. 4,55,799లు అందజేసినట్లు ఆ సంఘం ప్రతినిధి మడుపల్లి బాలకష్ణ మూర్తి చెప్పారు. విరాళం అందించేందుకు ఎమ్మెల్యేని కలిసిన వారిలో జీ. బాల శంకర్, జీ.యజ్ఞ నారాయణ, కందగడ్డల శ్రీనివాసరావు, తాడికొండ ప్రసాదు, చంద్రపాటి బాజీ ప్రసాదు ఉన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.1,02,44,254

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి హుండీల ఆదాయం 1,02,44,254 రూపాయలు వచ్చింది. ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా దేవాదాయ శాఖ తనిఖీ అధికారి కె. శ్రీనివాసరావు పర్యవేక్షణలో బుధవారం హుండీలను తెరచి లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. 104 రోజులకు గాను ఆలయం లోని హుండీలలో గల నగదు 98,48,539 రూపాయలు వచ్చాయి. వెండి రెండు కేజీల 188 గ్రాములు, బంగారం 48 గ్రాములు, అన్నదానం హుండీ ఆదాయం 3,95, 715 రూపాయలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. పోలీస్ సిబ్బంది, ఆలయ సూపరిటెండెంట్ అచ్యుత మధుసూదన్ రావు,ఆలయ సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

1 నుంచి వృత్తి పన్ను వసూలు

ప్రజాశక్తి-విజయవాడ: వృత్తి పన్ను వసూళ్లను సరళీకృతం చేసి మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని విజయవాడ-1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్నుదారుల నుంచి పన్నుల వసూలును పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వత్తి పన్ను వసూళ్లను వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.63 జారీచేసిందని, ఇది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందన్నారు.వివిధ వర్గాలకు చెందిన వేతన జీవులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు వారికి నిర్దేశించిన రేట్ల ప్రకారం వత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. దుకాణ యజమానులు, రూ.10 లక్షల కంటే అధిక వార్షిక టర్నోవర్ ఉన్న జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు వత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ. 15 వేల కంటే ఎక్కువ జీతం చెల్లిస్తున్న యజమానులు ఉద్యోగుల తరపున ప్రభుత్వానికి వత్తి పన్ను చెల్లించాలని ఆయన వివరించారు. 2025 మార్చి వన్ను కాలానికి (2025, ఏప్రిల్లో దాఖలు చేయాల్సిన) నెలవారీ ప్రొఫెషనల్ ట్యాక్స్ రిటర్న్‌ను వెబ్‌సైట్‌లో లాగిన్ అయి దాఖలు చేయాలని తెలిపారు.

నేడు జగ్గయ్యపేటకు మంత్రులు రాక

ప్రజాశక్తి జగ్గయ్యపేట : ఈనెల 27వ తేదీ గురువారం 11 గంటలకు పట్టణ సమీపంలోని బి కన్వెన్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయిలో 500 సీసీ కెమెరాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి జగ్గయ్యపేట పట్టణానికి రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా రానున్నట్లు జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు తెలిపారు.

రోడ్డుపైనే మురుగునీరు పారుదల

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి టు నడకుదురు రోడ్డులోని పాత చంద్రమౌళి ఆసుపత్రి వద్ద డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురికి నీరు రోడ్డు పైకి రావడంతో రోడ్డు వెంట ప్రయాణికులకు ఇబ్బందిక రంగా మారింది. ఆసుపత్రి భవనం పక్క డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వాడిననీరు నిల్వ ఉండి పొంగి నడకుదురు రోడ్ పైకి వచ్చి గుంతలుపడి ప్రమాదంగా మారింది. నిత్యం రద్దీగా వుండే ఈరోడ్డు పై నీరు నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహన గురవుతున్నారు. ఈ రహదారి వెంట భారీ వాహనాలురావటం తో ప్రయాణం ప్రమాదంగా మారిందని ప్రయాణీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున డ్రైనేజీ కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి యార్లగడ్డ మధు, కమిటీ సభ్యులు కరీముల్లా డిమాండ్ చేశారు

మురుగునీరు చూపిస్తున్న దృశ్యం

నేడు గ్రామోత్సవం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు గ్రామంలో కొలిచిన వారికి కొంగుబంగారమై భక్తుల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి గ్రామోత్సవం గురువారం ప్రారంభిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కోట యుగంధర రావు తెలిపారు. 27 నుంచి 31 వరకు 5 రోజులపాటు కోడూరు స్వతంత్ర పురం, దింటిమేరక, వేటపాలెం, నరసింహపురం, ఇస్మాయిల్ బేగ్ పేట, యర్రారెడ్డిపాలెం గ్రామాలలో అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందన్నారు. కావున ఆయా గ్రామాలలో అమ్మవారు తిరుగు వీధులలో భక్తులు అమ్మవారి వాహనానికి ఇబ్బంది లేకుండా స్వచ్ఛందంగా చెట్లు కొమ్మలను తొలగించాలన్నారు. 31 న ఆలయ ప్రధాన జాతర నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త కోట యుగంధర్ తెలిపారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్రంగా విచారించాలని నిరసన

విజయవాడ : పాస్టర్ ప్రవీణ్ మృతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నటరాజ్ డిమాండ్ చేశారు. లౌకిక దేశమైన భారతదేశంలో అన్ని ప్రాంతాలు, జాతులు, మతాలు, భాషలతో కూడిన ఉన్నత సంస్కృతి సాంప్రదాయాల సమాహారమని కెవిపిఎస్ దృఢంగా నమ్ముతుందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగ కరదీపికలో ఈ అంశాలన్నీ పొందుపరిచారన్నారు. క్రీస్తు రాజపురం, సున్నబట్టీల సెంటర్లోని 'పూలే– అంబేద్కర్ భవన్ వద్ద స్థానికులతో కలిసి కెవిపిఎస్ నాయకులు నిరసన చేపట్టారు. నటరాజు అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో సిఎస్ఐ చర్చి మెంబర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కర్రె మోస్సెస్ మాట్లాడుతూ విజయవాడ నుంచి తిరిగి రాజమండ్రి వెళుతున్న మార్గం మధ్యలో ఈ దుర్ఘటన జరగటం అన్యాయమన్నారు. జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ పాస్టర్ మతికి గల కారణాలను శిక్షించాలని కోరారు. న్యాయం జరిగే వరకూ కొవ్వొత్తుల ప్రదర్శనలు, నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు. 29న క్రీస్తు రాజపురం సున్నపు బట్టీల సెంటర్లో ఉన్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యాలయమైన 'పూలే– అంబేద్కర్ భవన్లో దళిత, ప్రజా, ఉద్యోగ, యువజన, విద్యార్థి, మహిళ, క్రైస్తవ సంఘాలతో 'రౌండ్ టేబుల్ సమావేశం' జరిపేలా, ప్రవీణ్ పాస్టర్ కుటుంబానికి రక్షణ, క్రైస్తవ మత ప్రజలకు రక్షణ కల్పించేలా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాల కోరారు. పిలుపునిచ్చారు.

ఆందోళన చేస్తున్న కెవిపిఎస్ నాయకులు, స్థానికులు

ఈ నిరసనలో భూతపల్లి బిక్షం, కాకాని వెంకయ్య, కె.విదయ్, కె.కోటేశ్వరరావు, బి.పుల్లయ్య, లాల్ ఖాన్, పద్మలక్ష్మి, దుర్గమ్మ, నీరజా, చరణ్య, సామ్రజ్యం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : అంతర్జాతీయ క్రైస్తవ ప్రబోధకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మతిలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నందున ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవ స్థాపక అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ మాదాసు ఫిలిప్ కోరారు. తిరువూరులోని ఫెలోషిప్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాస్టర్లపై దాడులు అరికట్టేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : గుంటూరులోని చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్‌లో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో, ఖో–ఖో మహిళల విభాగంలో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతిని కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనినివాస రెడ్డి, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి, డీన్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

సాఫ్ట్ టెన్నిస్‌లో అనూషకు స్వర్ణ, కాంస్య పతకాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఈనెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగిన 1వ సౌత్ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో మహిళ టీమ్ విభాగంలో భారతజట్టు స్వర్ణ పతకం సాధించింది. విజయవాడకు చెందిన క్రీడా కారిణి ఎన్.అనూష భారత జట్టుకు ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించిందని ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. టీమ్ విభాగంలో బంగారు పతకం, డబల్స్, మిక్సిడ్ డబల్స్ విభాగంలో రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అనూషకు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్, అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బిల్లా నీరజ, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు మండలంలోని మండలంలోని కె.పొన్నారం, వెంకటాపురం గ్రామాల్లో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన డ్రైనేజీ కాలువలను ఎంపిడిఓ జి.శ్రీను, ఎంపిపి మార్కపూడి గాంధీతో కలిసి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుచి నరసయ్య, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, ఈ కార్యక్రమంలో చశివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి - మైలవరం : ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో గత నెలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ప్రజ్ఞా వికాసం మోడల్ టెస్ట్‌లో విజేతలకు బుధవారం బహుమతులు అందజేశారు. మండల ప్రథమ టి.భాను శ్రీ 87 మార్కులు, ద్వితీయ దివ్యసాయి 86, ఎస్ హర్షవర్ధన్ 83 మార్కులు పొంది తృతీయ స్థానం సాధించినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కుమార్ నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యం కోసం కృషి చేస్తే సాధించలేనిది ఉండదన్నారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలని తల్లిదండ్రులను గురువులను మరువరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు సిహెచ్ సుధాకర్, మణికంఠ పాల్గొన్నారు.

క్రీడల బలోపేతమే ధ్యేయం : శాప్ చైర్మన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : క్రీడల బలోపేతమే ధ్యేయంగా అసోసియేషన్లు తమ కార్యకలాపాలను విస్తృతం చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఏపీ హాకీ, ఖోఖో అసోసియేషన్ల నిర్వాహకులతో బుధవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ల కార్యకలాపాలు, సమస్యలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ అసోసియేషన్లు బలోపేతమవ్వాలని, జిల్లాల్లో సైతం కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. స్పోర్ట్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను మాత్రమే కాకుండా స్టేట్ అసోసియేషన్, జిల్లా అసోసియేషన్లు కూడా క్యాలెండర్లను తయారుచేసి సమర్ధవంతంగా క్రీడలను నిర్వహించాలన్నారు. ఖోఖో బలోపేతానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, ఒక ప్రాంతానికే ఖోఖోను పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో సైతం ఖోఖో క్రీడను నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఖోఖో, హాకీ క్రీడలకు ఉన్న బ్రాండ్‌ను అసోసియేషన్లు ఎప్పుడైతే ప్రచారం చేస్తాయో మారుమూల ప్రాంతాలకు సైతం క్రీడలు వేగవతంగా చేరతాయన్నారు. హాకీ క్రీడకు ప్రసిద్ధి చెందిన ఏపీ నేడు వెనుకంజలో ఉందని, హాకీ అసోసియేషన్ పనితీరు

మెరుగుపర్చుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లోనూ హాకీని నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, హాకీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా అసోసియేషన్ కృషి చేయాలన్నారు.

అసోసియేషన్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

క్రీడా అసోసియేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు పేర్కొన్నారు. అసోసియేషన్లు ఆర్థికంగా పుంజుకోవాలని, ఆర్థిక పరిపుష్టి కలిగిన వ్యక్తులను, ఔత్సాహికులను అసోసియేషన్లలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్.సీతారామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, ఏపీ హాకీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాణక్యరామ్, సెక్రటరీ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ బెల్స్ తెలుగు పక్ష పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగు పక్ష పత్రిక మార్నింగ్ బెల్స్ (ది సౌండ్ ఆఫ్ ట్రూత్) కోస్తాంధ్ర ఆవిష్కరణ బుధవారం ఉదయం బుక్ ఫెస్టివల్ సొసైటీ భవనంలో జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర ప్రముఖులు డాక్టర్ వేముల హాజరత్తయ్యగుప్త మార్చి నెల రెండో పక్ష పత్రికను ఆవిష్కరించారు. సభాధ్యక్షునిగా జిఆర్‌కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ వార్త సేకరణ, ఆ వార్త ముద్రణ అనంతరం ఆ వార్త పాఠకుల హృదయానికి హత్తుకునేలా ఉండే మూడు ప్రక్రియల్లో ఉంటుందని, సమాజ హితమే పత్రిక అభిమతమని, ఎన్నో పత్రికలు ఆవిర్భవించి కనుమరుగవటం చూస్తున్నామని, పదేళ్లకు పైగా పక్షపత్రికను నిర్వహిస్తూ విజయవాడ కేంద్రంగా ఇక్కడ మరొక ముద్రణ ప్రారంభించటం హర్షదాయకమని అన్నారు. ఆత్మీయ అతిథిగా రచయిత, కవి డాక్టర్ ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ సమాజాన్ని ఆలోచింప చేసేది పత్రిక అని, ఎన్నో ఉద్యమాలకు, విప్లవాలకు పత్రికలు ఊపిరి పోసాయని, సమాజంలో ఉండేటువంటి రుగ్మతలను వార్తల రూపంలో ప్రజల ముందుకు తెచ్చేవి పత్రికలేనని, మార్నింగ్ బెల్స్ పత్రిక అమరావతి కేంద్రంగా మరో ముద్రణను ప్రారంభించడం శ్లాఘించదగిన విషయమన్నారు. జాతీయ వార్తలతో పత్రిక

మార్నింగ్ బెల్స్ తెలుగు పక్ష పత్రికను ఆవిష్కరిస్తున్న నగర ప్రముఖులు డాక్టర్ వేముల హాజరత్తయ్యగుప్త, గోళ్ల నారాయణ, తదితరులు

వెలుగొందాలని అన్నారు. ఆత్మీయ అతిథిగా లయన్ దామర్ల శ్రీ శాంతి మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో లైన్స్ క్లబ్ చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలకు పత్రికల తోడ్పాటు, సహకారం గణనీయమైనదని పత్రికల సూచనలను విమర్శలుగా తీసుకోకుండా సద్విమర్శలుగా తీసుకుని ముందుకు అడుగు వేస్తే సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవచ్చని అన్నారు. విజయవాడలో ఆవిష్కరణ కాబడిన కొత్త పత్రిక ఉన్నతంగా ఎదగాలని కోరుతూ ప్రసంగించారు. పత్రిక అధిపతి ప్రిన్స్ వేదికపై అతిథులకు జ్ఞాపికలందించి దుశ్శాలువలతో గౌరవించారు. సభ నిర్వహణ అమ్ముల ఎస్.ప్రసాద్ చేశారు.

నేడు ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి ఖిల్లాపై హజరత్ సయ్యద్ గాలిబ్ షాహిద్ బాబా వారి 437వ ఉరుసు మహోత్సవం ఈ నెల 27న జరుగుతుందని ముజావర్ సయ్యద్ ఖాజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ముజావర్ వీధి నుంచి రాత్రి 11 గంటలకు మేళతాళాలు, భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యే ఉరుసు మహోత్సవ ఊరేగింపు పురవీధుల్లో తిరిగి తెల్లవారుజామున 4 గంటలకు కొండపల్లి ఖిల్లా మీద ఉన్న దర్గా వద్దకు చేరుకోవడంతో ముగుస్తుందన్నారు. యాత్రికులు వేలాదిగా ఉరుసు మహోత్సవానికి హాజరై బాబా ఆశీస్సులు పొందాలని కోరారు. 28న శుక్రవారం కొండపల్లి ముజావర్ వారి వీధి షాదీఖానా వద్ద దీపారాధన, యాత్రికులకు భారీ అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

సిసి కెమెరాలను ప్రారంభించిన అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు

సిసి కెమెరాలు ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో నేరాల నిరోధానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో వివిధ ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలను మైలవరం అసిస్టెంట్ కమిషనర్ వై.ప్రసాదరావు పోలీస్ స్టేషన్‌లో బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నేరాలు నిరోధానికి వివిధ ప్రాంతాల్లో 64 నిఘా నేత్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపారులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఎస్ఐ సత్యనారాయణ, సిఐ గిరిబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొత్తూరు గంగబాబు, ఉపాధ్యక్షులు గుడిమెట్ల సతీష్ బాబు, కుందా వెంకటేశ్వరరావు, గుడిమెట్ల వెంకటేశ్వరరావు, దారా పవన్ కలిశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

క్రాంప్టన్ ఇన్ఫినియా సరికొత్త లైటింగ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అలంకరణ, సౌందర్యపరంగా ఉన్నతమైన లైటింగ్ కొత్త శ్రేణిని తీసుకువస్తూ, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, రెండు కొత్త ఉత్పత్తులను ప్రారంభించినట్లు సంస్థ బిజినెస్ హెడ్ నాయక్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో నూతన ఉత్పత్తులు పరిచయ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాటెన్ లైట్స్ పోర్ట్‌ఫోలియో శ్రేణిని విస్తరించిందన్నారు. ఇన్ఫినియా 24 వాట్స్ అనేది ప్రిస్టేక్ టెక్నాలజీతో ప్రత్యేకంగా రూపొందించబడిన ఇన్ డైరెక్ట్ లైటింగ్ ప్రొడక్ట్ అని తెలిపారు. ఇన్ఫినియా 24 డబ్ల్యు డెకరేటివ్ ఎండ్‌క్యాప్‌లతో కూడిన ప్రత్యేకమైన డిజైన్‌తో వస్తుందని, ఇది సౌందర్యపరంగా ఆకర్షణీయమైన ఫినిష్‌తో ప్రకాశవంతమైన కాంతిని ఇస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.